


## హోలిస్పిరిట్ పవర్ మినిస్ట్రీస్, రేణిగుంట

## మౌనము

**మూలవాక్యము: యెష 53:7**

అతడు దౌర్జన్యము నొందెను. బాధింపబడినను అతడు నోరు తెరువలేదు. వధకు తేబడు గొఱ్ఱెపిల్లయు బొచ్చు కత్తిరించు వానియెదుట గొఱ్ఱెయు మౌనముగా నుండునట్లు అతడు నోరు తెరువలేదు.

**మనము ఎప్పుడు మౌనముగా ఉండాలి:**

**1. స్తుతించునప్పుడు:**

**కీర్త 65:1** దేవా, సీయోనులో మౌనముగానుండుట నీకు స్తుతి చెల్లించుటే నీకు మ్రొక్కుబడి చెల్లింపవలసియున్నది.

**కీర్తన 132:13** యెహోవా సీయోనును ఏర్పరచుకొనియున్నాడు. తనకు నివాసస్థలముగా దానిని కోరుకొని యున్నాడు.

**2. కనిపెట్టుచున్నప్పుడు:**

**కీర్త 37:7** యెహోవా యెదుట మౌనముగానుండి ఆయనకొరకు కనిపెట్టుకొనుము. తన మార్గమున వర్ధిల్లువాని చూచి వ్యసనపడకుము.

**లూకా 1:20** మరియు నా మాటలు వాటికాలమందు నెరవేరును; నీవు వాటిని నమ్మలేదు గనుక ఈ సంగతులు జరుగు దినము వరకు నీవు మాటలాడక మౌనివై యుందువని అతనితో చెప్పెను.

**3. ఆలయములో:**

**హబ 2:20** అయితే యెహోవా తన పరిశుద్ధాలయములో ఉన్నాడు. ఆయన సన్నిధిని లోకమంతయు మౌనముగా ఉండునుగాక.

**జెక 2:13** సకలజనులారా, యెహోవా తన పరిశుద్ధమైన నివాసము విడిచి వచ్చుచున్నాడు, ఆయన సన్నిధిని మౌనులైయుండుడి.

**యెష 41:1** ద్వీపములారా, నా యెదుట మౌనముగా నుండుడి. జనులారా, నూతన గలము పొందుడి. వారు నా సన్నిధికి వచ్చి మాటలాడవలెను. వ్యాజ్యెము తీర్చుకొనుటకు మనము కూడుకొందుము రండి.

**4.పరలోకములో:**

**ప్రక 8:1**ఆయన యేడవ ముద్రను విప్పినప్పుడు పరలోకమందు ఇంచుమించు అరగంట సేపు నిశ్శబ్దముగా ఉండెను.

**5.నిందింపబడినప్పుడు:**

**విలాప 3:28** అతని మీద దానిని మోపిన వాడు యెహోవాయే. గనుక అతడు ఒంటరిగా కూర్చుండి మౌనముగా ఉండవలెను.

**6. మౌనము జ్ఞానముగా ఎంచబడుట:**

**యోబు 13:5** మీరు కేవలము మౌనముగా నుండుట మేలు. అది మీకు జ్ఞానమని యెంచబడును.

**సామె 17:28** ఒకడు మూఢుడైనను మౌనముగా నుండిన యెడల జ్ఞాని అని యెంచబడును. అట్టివాడు పెదవులు

మూసికొనగా వాడు వివేకి అని యెంచబడును.

**7.అర్హత లేనప్పుడు:**

**మత్త 22:12** స్నేహితుడా పెండ్లి వస్త్రము లేక ఇక్కడికేలాగు వచ్చితివని అడుగగా వాడు మౌనియైయుండెను.

**8. అవసరమైనప్పుడు మౌనముగా ఉండకూడదు:**

**అ.కా 18:9** రాత్రివేళ దర్శనమందు ప్రభువు నీవు భయపడక మాటలాడుము, మౌనముగా ఉండకుము.

**9.కావలి వారు మౌనముగా ఉండకూడదు:**

**యెష 62:6** యెరూషలేమా, నీ ప్రాకారముల మీద నేను కావలి వారిని ఉంచియున్నాను. రేయైన పగలైన వారు మౌనముగా ఉండరు.

**10.క్రీస్తు మౌనము:**

**అ.కా 8:32** అతడు లేఖనమందు చదువుచున్న భాగమేదనగా ఆయన గొఱ్ఱెవలె వధకు తేబడెను. బొచ్చు కత్తిరించువాని యెదుట గొఱ్ఱెపిల్ల ఏలాగు మౌనముగా ఉండునో ఆలాగే ఆయన నోరు తెరవకుండెను.

**11.తండ్రియైన దేవుని మౌనము:**

**కీర్తన 50:3** మన దేవుడు వేంచేయుచున్నాడు. ఆయన మౌనముగా నుండడు. ఆయన ముందర అగ్ని మండుచున్నది. ఆయన చుట్టు ప్రచండ వాయువు విసరుచున్నది.

**కీర్తన 83:1** దేవా, ఊరకుండుము దేవా, మౌనముగా ఉండకుము ఊరకుండకుము.

**12.మౌనముగా వుండుటకు సమము కలదు:**

**ప్రసంగి 3:7** చింపుటకు కుట్టుటకు; మౌనముగా నుండుటకు మాటలాడుటకు;

**13.దేవుని సన్నిధిలో మనము మౌనముగా వుండాలి:**

**హబక్కూకు 2:20** అయితే యెహోవా తన పరిశుద్ధలయములో ఉన్నాడు, ఆయన సన్నిధిని లోకమంతయు మౌనముగా ఉండును గాక.

జెకర్యా 2:13 సకలజనులారా, యెహోవా తన పరిశుద్ధమైన నివాసము విడిచి వచ్చుచున్నాడు. ఆయన సన్నిధిని మౌనలై ఉండుడి.

**14.కొరింథీ సంఘస్త్రీలకు మాత్రమే ప్రత్యేక హెచ్చరిక:**

**1 కొరింథీ 14:34** స్త్రీలు సంఘములలో మౌనముగా ఉండవలెను; వారు లోబడియుండవలసినదే గాని, మాటలాడుటకు వారికి సెలవు లేదు. ఈలాగు ధర్మశాస్త్రమును చెప్పుచున్నది.